# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 356 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 11, జూలై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




సచివాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు ఒక్కొక్కరికి రూ.25లక్షల చెక్కును అందించిన ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి



# తెలంగాణ డీజీపీగా జితేందర్..

**ప్రభుత్వం ఉత్తర్వులు..వెంటనే బాధ్యతలు స్వీకరణ**

**ముఖ్యమంత్రి రేవంత్‌తో మర్యాదపూర్వక భేటీ**

హైదరాబాద్,జూలై10(నమస్తే ఉదయం): తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి జితేందర్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు డీజీపీగా ఉన్న రవి గుప్తాను హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

బుధవారమే ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఆయన ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఇన్ఫోర్స్మెంట్ డీజీగా ఆదనపు బాధ్యతలు కూడా నిర్వర్తిస్తున్నారు. నూతన డీజీపీగా నియమితులైన జితేందర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లో రైతు కుటుంబంలో జన్మించిన జితేందర్ 1992 ఐపీఎస్ బ్యాచ్ అధికారి. ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు ఎంపికయ్యారు. తొలుత నిర్మల్ ఏఎస్పీగా పనిచేసిన అనంతరం బెల్లంపల్లి అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తిం చారు. అప్పట్లో నక్సల్స్ ప్రభావం ఎక్కువగా ఉన్న మహబూబ్‌నగర్, గుంటూరు జిల్లాల ఎస్పీగా ఉన్నారు. తర్వాత ఢిల్లీ సీబీఐలో.., 2004-06 వరకు గ్రేహౌండ్స్‌లో పనిచేశారు.

అనంతరం డీఐజీగా పదోన్నతి పొంది విశాఖపట్నం రేంజ్‌లో బాధ్యతలు నిర్వర్తించారు. అప్పాలో కొంతకాలం పనిచేసి తెలంగాణ ఉద్యమం సమయంలో వరంగల్ రేంజ్ డీఐజీగా కొనసాగారు. ఆంధప్రదేశ్ సీఐడీ, ఎంక్వయిరీ కమిషన్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో బాధ్యతలు నిర్వర్తించిన అనంతరం హైదరాబాద్ కమిషనరేట్‌లో ట్రాఫిక్ అదనపు కమిషనర్‌గా పనిచేశారు. తర్వాత తెలంగాణ శాంతిభద్రతల విభాగం అదనపు డీజీపీగా, జైళ్లశాఖ డీజీగా

మిగతా.. 2లో



# ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టు సుమోటో విచారణ

- సంయమనం పాటించాలని మీడియాకు సూచన
- జడ్జిల పేర్లు, ఫోన్ నంబర్లు వెల్లడించవద్దని ఆదేశాలు

హైదరాబాద్,జూలై10(నమస్తే ఉదయం): ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంయమనం పాటించాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్ధాంతం చేయొద్దని, జడ్జిలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు బహిర్గతం చేయొద్దని స్పష్టం చేసింది. ఫోన్ నంబర్లు, ఫొటోలు బహిర్గతం చేయొద్దని సూచించింది. అలాగే తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 23కి వాయిదా వేసింది. రాజకీయ నేతలతో పాటు జడ్జిల ఫోన్లు ట్యాప్ చేశారని పత్రికల్లో కథనాలు రావడంతో ఫోన్ ట్యాపింగ్ కేసును

మిగతా.. 2లో





# తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ

హైదరాబాద్,జూలై10 (నమస్తే ఉదయం): తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల బదిలీ జరిగింది. 15 మంది ఐపీఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల వివరాలిలా ఉన్నాయి. లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీగా మహేష్ భగవత్, హోంగార్డ్స్ అడిషనల్ డీజీగా స్వాతి లక్రా, టిజిఎస్‌పి బెటాలియన్ అడిషనల్ డీజీగా సంజయ్ కుమార్ జైన్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీగా స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ కమిషనర్‌గా సుధీర్ బాబు, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి, మల్టీ జోన్ 1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, రైల్వే, రోడ్ సేఫ్టీ ఐజిగా రమేష్ నాయుడు, మల్టీజోన్ 1ఐజిగా సత్యనారాయణ, హైదరాబాద్ సీఆర్ హెడ్ కోటర్ డీసీపీగా రక్షితమూర్తి,మెదక్ ఎస్పీగా డి. ఉదయ్ కుమార్ రెడ్డి, వనపర్తి ఎస్పీగా గిరిధర్, ఈస్ట్ జోన్ డీసీపీగా బాలస్వామి, సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీగా చంద్ర మోహన్ నియమితులయ్యారు.



# రహదారుల విస్తరణకు అధిక ప్రాధాన్యం

- ఎన్‌హెచ్‌ఎ అధికారులతో సమన్వయం చేసుకోవాలి
- భూసేకరణ సమస్యలు రాకుండా రైతులతో చర్చించాలి
- వారికి వీలైనంత ఎక్కువ పరిహారం ఇచ్చేలా చూడాలి
- రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ రహదారి విస్తరణ
- ఆర్‌ఆర్‌ఆర్ బూసేకరణకు ఉన్న అడ్డంకులు తొలగించాలి
- కలెక్టర్లు, అధికారులతో సమీక్షించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై10(నమస్తే ఉదయం): జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలని అన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్ హెచ్‌ఏఐ పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహిం చారు. ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు.

స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులను పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వేరుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం,

మిగతా.. 2లో

# కాంగ్రెస్ మార్క్.. మార్పు వచ్చింది

- బల్లిపడిన టిఫిన్లు..చిట్టెలుక పడ్డ చట్నీలు
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా



హైదరాబాద్,జూలై10(నమస్తే ఉదయం): మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి అని అన్నారని.. మొత్తానికి.. కాంగ్రెసోళ్లు వచ్చారు.. పెద్ద మార్పే తెచ్చారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆనాటి కాంగ్రెస్ పాలనలో.. ప్రభుత్వ హాస్టళ్లలో దుస్థితి.. పురు గుల అన్నం.. నీళ్ల చారు ఉండేవన్నారు.

ఈనాటి కాంగ్రెస్ పాల నలో.. ప్రభుత్వ హాస్టళ్లలో ఇంకా అధ్వాన్న పరిస్థితి ఉందన్నారు. బల్లిపడిన టిఫిన్లు, చిట్టెలుకలు తిరిగే చట్నీలు పిల్లలకు వడ్డిస్తున్నారన్నారని ఫైర్ అయ్యారు. మొన్న భువన గిరి సాంఘిక సంక్షేమ పాఠశాలలో.. కలుషిత ఆహారం తిన్న విద్యార్థి జీవితం విషాదాంతంగా మారిన విషయాన్ని

మిగతా.. 2లో



# రుణమాఫీ కోసం సర్కార్ కసరత్తు

- నిధుల సమీకరణ కోసం నానా తంటాలు
- మూడు దశల్లో ఇచ్చేలా ప్రణాళికలు

హైదరాబాద్,జూలై 10(నమస్తే ఉదయం): రైతు రుణమాఫీ పథకానికి నిధుల కోసం నానా తంటాలు పడు తున్నట్లు తెలుస్తోంది. నిధుల సమీకరణ ప్రస్తు తసమయంలో చాల కష్టమైన పనిగా మారింది. గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి గుదిబండగా మారింది. ఈ క్రమంలె రుణమాఫీ కష్టమైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం

మిగతా.. 2లో

# వీధికుక్కల నియంత్రణకు చర్యలు

**జిహెచ్‌ఎంసికి హైకోర్టు ఆదేశం**





హైదరాబాద్,జూలై10(నమస్తే ఉదయం): హైదరాబాద్‌లో వీధి కుక్కల నియంత్రణపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కుక్కల నియంత్రణకు వారంలోగా నిపుణుల కమిటీ వేయాలని జీహెచ్‌ఎంసీని ఆదేశించింది. ఉదాసీనంగా వ్యవహరించేవారిని వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. వీధి కుక్కల దాడిలో బాలుడి మృతిపై దాఖలైన పిల్‌పై ఉన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. ఈ క్రమంలోనే జీహెచ్‌ఎంసీకి ఆదేశాలు జారీ చేసి.. తదుపరి విచారణను ఈ నెల 18కి వాయిదా వేసింది. వీధికుక్కల నియంత్రణపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. కుక్కల నియంత్రణకు వారంలోగా నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశించింది.

మిగతా.. 2లో

# 2లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది..!?

- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈటెల ప్రశ్న



హైదరాబాద్,జూలై 10(నమస్తే ఉదయం): రెండు లక్షల ఉద్యోగాలు ప్రకటిస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగానే వాటి ఊసే ఎత్తడం లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ ఏమ్యిందని, మెగా డిఎస్సీ ఎక్కడ పోయిందని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ గద్దనెక్కిందని అన్నారు. మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్‌లో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ ఆధ్వర్యంలో ఉప్పల్ అసెంబ్లీ కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్కారుపై అవిశ్వాసం ప్రకటించిన నిరుద్యోగ యువత యుద్ధం చేస్తున్నారని విమర్శించారు. పీర్జాదిగూడలో 1985లో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్లను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చడం సరికాదన్నారు. ఉప్పల్‌లో 35 ఏళ్ల క్రితం పేదలు నిర్మించుకున్న ఇళ్లను వక్ఫ్ భూములు అంటూ ప్రభుత్వ స్థలాలుగా చెప్పడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, భేతి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో ఘనంగా లాల్‌దర్వాజ బోనాలు

**ఉత్సవాల్లో పాల్గొన్న గవర్నర్ రాధాకృష్ణన్**

న్యూఢిల్లీ,జూలై10(నమస్తే ఉదయం): ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధా కృష్ణన్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. అనంతరం తెలంగాణ గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. దేవుడు ఒక్కడే అయినా.. భిన్న రూపాల్లో మనమంతా కొలుస్తామన్నారు. అదే సెక్యూలరిజానికి నిజమైన నిర్వచనమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ బోనాల ఉత్సవాల్లో ఆ సంస్కృతి స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. తాను రెండోసారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నానని, ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఈ ఉత్సవాలకు హాజరయ్యేందుకు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు వచ్చిన గవర్నర్ రాధాకృష్ణన్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.






# అర్హులైన వారికే రైతుభరోసా పెట్టుబడి

- వ్యవసాయ రంగాన్ని కాపాడుకునే ప్రయత్నం
- సన్న,చిన్నకారు రైతులకే చేయూత
- హామీ అమలుకే ప్రజాభిప్రాయ సేకరణ
- వెల్లడించిన మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల

ఖమ్మం,జూలై10(నమస్తే ఉదయం): వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా అందజేస్తామని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఆ హామీని అమలు చేయడం కోసం తమ ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన రైతు భరోసా పథకం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనందున రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టిందన్నారు. త్వరలోనే పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని చెప్పారు. రైతుభరోసా పథకం అమలు కోసం ఉమ్మడి పది జిల్లాల్లో పర్యటించి ప్రజలు, రైతుల నుంచి అభిప్రాయాలు సేకరించి విధివిధానాలు రూపొందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ క్రమంలో రైతు భరోసా అమలుపై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. జిల్లాల వారీగా అనేక మంది నుంచి అభిప్రాయాలను సేకరిస్తోంది. అందులో భాగంగా ఖమ్మం

మిగతా.. 2లో



# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

- పాల ట్యాంకర్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు
- ప్రమాదంలో 18 మంది దుర్మరణం

లక్నో,జూలై10(నమస్తే ఉదయం): ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఉన్నావ్ జిల్లాలో బుధవారం తెల్లవారుజామున ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై స్లీపర్ బస్సు, పాల ట్యాంకర్‌ను ఢీకొనడంతో 18 మంది

మిగతా.. 2లో

# రహదారుల విస్తరణకు అధిక ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయిం చారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు. స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్–విజయవాడ కారిడార్‌లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ–దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు. హైదరాబాద్ –మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్‌పూర్–విజయవాడ కారిడార్‌లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్‌లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల, విజయవాడ–నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్‌హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్‌హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ఓఎస్డీలు శేషాద్రి, మాణిక్‌రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

మొదటిపేజీ తరువాయి..

అయితే, ఉదాశీనంగా వ్యవహరించే వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించింది. పిల్లలతో పాటు జనాలపై కుక్కల దాడుల నేపథ్యంలో ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో గతంలోనూ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా మరణాలకు కారణమవుతున్న వీధికుక్కల నియంత్రణకు ఏం చర్యలు తీసుకున్నారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వీధికుక్కల నియంత్రణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని.. వ్యాక్సినేషన్ చేయడం లేదని.. సరైన ఆహారం లేకపోవడంతో జనాలపై దాడులు చేస్తున్నాయని ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. గతేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ బాగ్ అంబర్‌పేటలో పాఠశాల విద్యార్థిపై దాడి చేయగా.. మృతి చెందిన విషయం తెలిసిందే.

విద్యార్థి మృతి సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణలోకి తీసుకుంది. గత నెలలోనూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బిహార్ వలస దంపతుల ఆరేళ్ల కొడుకుపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో కన్నుమూశాడు. ఆయా ఘటనలపై బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి బాధ్యత తీరిందని భావించొద్దని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అనుపమ్ త్రిపాఠి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే.

# అర్హులైన వారికే రైతుభరోసా పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి..

జిల్లాలో మంత్రుల బృందం పర్యటించింది. ఈ జిల్లాల పర్యటన ముగిసిన తరువాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అందులో భాగంగానే జూలై 10 ఖమ్మం, 11న అదిలాబాద్, 12న మహబూబ్ నగర్, 15న వరంగల్, 16న సంగారెడ్డి(మెదక్), 18న నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్గొండ, 23న రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయాల్లో రైతుల నుంచి ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్లు షెడ్యూల్‌ను రూపొందించారు. రైతుభరోసాపై విధివిధానాల ఖరారు కోసం రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. అన్నిజిల్లాలో అభిప్రాయాలు సేకరించి, త్వరలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు. అలాగే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా స్పందించారు. గత ప్రభుత్వం ఏ స్కీమ్ చేపట్టినా ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదన్నారు. నాలుగు గోడల మధ్య నిర్ణయం తీసుకుని ప్రజలపై రుద్దారన్నారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతీపైసా ప్రజల నుంచి వచ్చిందేనని, రైతులు ఇచ్చే సూచనలపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామ న్నారు. అలాగే ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రైతుల ఆలోచన మేరకే ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. రైతుల అభిప్రాయం తీసుకున్నాకే రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామన్నారు. నిజమైన రైతులకే రైతుభరోసా అందాలని మంత్రి తుమ్మల అన్నారు.ప్రజల ఆలోచనల మేరకు ప్రభుత్వం ముందుకెళుందని తుమ్మల అన్నారు.

గతంలో జరిగిన ఆర్థిక నష్టాన్ని ప్రజలు గమనించారని వ్యాఖ్యానించారు. చిన్న, సన్నకారు రైతులకు చేయూతనిచ్చేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. రైతుల అభిప్రాయాల సేకరణ తర్వాతే ప్రభుత్వ నిర్ణయం ఉంటుందని చెప్పారు.

# తెలంగాణ డీజీపీగా జితేందర్..

మొదటిపేజీ తరువాయి..

పనిచేశారు. ప్రస్తుతం హోంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆయన 2025 సెప్టెంబరులో పదవీవిరమణ చేయనున్నారు. దీంతో తెలంగాణ డీజీపీగా 14 నెలలపాటు కొనసాగే అవకాశం ఆయనకు ఉంది. మరోవైపు ప్రస్తుత డీజీపీ రవి గుప్తాను హోంశాఖలో ప్రభుత్వ ప్రత్యేక చీఫ్ సెక్రటరీగా నియమిస్తున్నట్టు ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం అందిస్తున్న స్కేలు ప్రకారమే ఆయనకు వేతనం అందించనున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా తెలంగాణ డీజీపీగా నియమితులైన సందర్భంగా సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని జితేందర్ కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసిన డీజీపీకి సీఎం రేవంత్ అభినందనలు తెలిపారు.






## ఫోన్ ట్యాపింగ్ కేసుపై
# హైకోర్టు సుమోటో విచారణ

మొదటిపేజీ తరువాయి..

హైకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసింది. కేసు విచారణ జరుగుతోందని, నిందితులను అరెస్టు చేసినట్టు కౌంటర్‌లో పేర్కొంది. పలువురు పోలీసు అధికారుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్టు తెలిపింది. ఈ వ్యవహారంపై బుధవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా కూడా సంయమనం పాటించాలని, ట్యాపింగ్‌కు గురైన జడ్జిల వివరాలను వెల్లడి చేయొద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ పలు రాజకీయ నాయకులు, హైకోర్టు జడ్జీల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు పత్రికల్లో వచ్చిన కథనాలు వచ్చాయి. వాటిని సుమోటోగా స్వీకరించిన హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. మరోవైపు ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుల్ని విచారించిన అధికారులు కీలక విషయాలను రాబట్టారు. అందులో హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా ట్యాప్ చేశామని నింధితులు విచారణలో ఒప్పుకున్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన జడ్జీల పేర్లు ఎక్కడ వాడొద్దు. వారి ఫోన్ నెంబర్లు, కుటుంబ సభ్యుల పేర్లు, ఫోటోలు బహిర్గతం చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. వాళ్ల వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసరంగా రాద్ధాంతం చేయొద్దు అని మీడియా సంస్థలను హైకోర్టు ఆదేశించింది. అనంతరం.. ఈ కేసు విచారణను తెలంగాణ హైకోర్టు జూలై 23కి వాయిదా వేసింది.

# కాంగ్రెస్ మార్క్.. మార్పు వచ్చింది

మొదటిపేజీ తరువాయి..

ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. నిన్న కోమటిపల్లి హాస్టల్‌లో ఉప్మాలో బల్లి పడి.. 20 మంది విద్యార్థులకు వాంతులు అయ్యాయన్నారు. సుల్తాన్ పూర్ జేఎన్టీయూ హాస్టల్‌లో చట్నీలో చిట్టెలుక దర్శనంతో విద్యార్థులు బెంబేలెత్తుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ విషాహారం తింటే.. విద్యార్థుల ప్రాణాలకు గ్యారెంటీ ఎవరని ప్రశ్నించారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తల్లిదండ్రులకు భరోసా ఎక్కడుందని నిలదీశారు. కలుషిత ఆహారం వల్ల... పిల్లలు ఆడుకోవాల్సిన వయసులో ఆసుపత్రుల పాలవుతున్నారన్నారు. అస్తవ్యస్థంగా మారిన ప్రభుత్వ వ్యవస్థ వల్లే.. విద్యార్థులకు ఈ అవస్థ... ఈ అస్వస్థత.. అని పేర్కొన్నారు. ఇకనైనా కాంగ్రెస్ సర్కారు కళ్లు తెరవాలన్నారు. లేకపోతే.. భావిభారత పౌరుల నిండు ప్రాణాలకే ప్రమాదమన్నారు. వైఫల్యాలను సరిచేయకపోతే ఊహించని విషాదం చోటు చేసుకుంటుందని తెలిపారు.

# యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

మృతి చెందగా, 19 మందికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఉన్నావ్ జిల్లా బంగార్‌మౌ ప్రాంతంలోని జోజికోట్ గ్రామ సమీపంలోని బెహతా ముజావర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించామని, వారి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు చెప్పారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెల్లవారుజామున 5.15 గంటలకు బీహార్ నుంచి ఢిల్లీ వెళ్తున్న డబుల్ డెక్కర్ బస్సు పాల ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులందరినీ బయటకు తీసి చికిత్స నిమిత్తం సిహెచ్‌సి బంగార్మావుకు తరలించారు. కాగా, ప్రాథమిక విచారణలో బస్సు అతివేగంగా దూసుకురావడంతో ప్రమాదం జరిగినట్లు అనుమానిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించి మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## రుణమాఫీ కోసం
# సర్కార్ కసరత్తు

మొదటిపేజీ తరువాయి..

అనేక మార్గాల్లో కసరత్తు చేస్తోంది. ఆగస్టు 15లోగా రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిధుల సేకరణపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ముఖ్యంగా ప్రతి నెలా తీసుకుంటున్న రుణాలను జాగ్రత్తగా ఖర్చు చేస్తూ, పాత అప్పుల కిస్తీలు కడుతూ ఎంతో కొంత నిధులను ఆదా చేస్తూ వచ్చింది. రాష్ట్ర ఖజానాకు వివిధ మార్గాల ద్వారా వస్తున్న ఆదాయంలోనూ కొంత మిగులుబాటు అయ్యేలా చూస్తోంది. రైతు రుణమాఫీ పథకం అమలుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. అందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటోంది. ముఖ్యంగా నిధుల సేకరణకు రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే పలు మార్గాలను ఆలోచించి పెట్టుకుంది. వీటిపై కసరత్తు చేయాల్సిందిగా ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించింది.

అదేసమయంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీ స్థాయిలోనూ ప్రయత్నాలు చేస్తున్నారు. మార్కెట్ నుంచి సేకరించే బడ్జెట్ అప్పులను జూలై, ఆగస్టు నెలల్లో ఎక్కువ మొత్తంలో తీసుకునేందుకు అవకాశం కల్పించాలని కేంద్రాన్ని కోరుతూనే.. భూములను హామీగా పెట్టి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి తీసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తోంది. మరోవైపు నెలవారీగా తీసుకుంటున్న బడ్జెట్ రుణాలను ఖజానాలో జమ చేసి పెడుతోంది. ఇప్పటికే రుణమాఫీ పథకం కోసం రూ.10 వేల కోట్ల వరకు ఖజానాలో నిల్వ చేసినట్లు సమాచారం. వాస్తవానికి రుణమాఫీ కోసం రూ.31 వేల కోట్లు అవసరమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది ప్రాథమికంగా అంచనా వేసిన మొత్తం. పథకాన్ని పూర్తిగా అమలు చేసేనాటికి నిధుల మొత్తం తగ్గవచ్చన్న అభిప్రాయాలున్నాయి. ఏదేమైనాఈ ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఏప్రిల్‌లో రూ.4000 కోట్లు, మేలో 4000 కోట్లు, జూన్‌లో 5000 కోట్ల చొప్పున మార్కెట్ రుణాలను సేకరించింది. జూలై, ఆగస్టు నెలల్లో తీసుకునే మార్కెట్ రుణాల్లో కొన్ని నిధులను రుణమాఫీ పథకానికి మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జూలైలో రూ.6,500 కోట్లు, ఆగస్టులో రూ.5000 కోట్ల మేర రుణం తీసుకోవాలని ముందస్తు ప్రణాళికను నిర్దేశిరచుకుంది. ఆ 11,500 కోట్లలో ప్రభుత్వ వ్యయాలు, పాత అప్పుల కిస్తీలు పోను ఎంతో కొంత ఆదా చేయనుంది. ఈ రెండు నెలల రుణాల్లో ఇప్పటికే రూ.2000 కోట్లు తీసుకున్నందున మిగతా రూ.9,500 కోట్లలో ఒకేసారి ఎక్కువ మొత్తాన్ని తీసుకోవడానికి అనుమతి ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. కేంద్రం అనుమతించి, ఒకేసారి పెద్ద మొత్తంలో రుణం తీసుకుంటే ఎక్కువ భాగాన్ని రుణమాఫీ పథకానికి మళ్లించాలని సర్కారు యోచిస్తోంది. రుణమాఫీ పథకంతో పాటు ఇతర వ్యయాల కోసం ప్రభుత్వం పలు రకాలుగా నిధుల సేకరణ ప్రయత్నాలు చేస్తోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములను ప్రైవేటు బ్యాంకుల వద్ద హామీగా పెట్టి రుణాలు తీసుకోవడంపై కసరత్తు చేస్తోంది. కానీ, ఇలాంటి రుణాలపై కొన్ని సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ రుణాలను కూడా ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోనే లెక్కిస్తామంటూ కేంద్ర ప్రభుత్వం భీష్మిస్తే ఇబ్బంది తప్పదన్న అభిప్రాయాలున్నాయి. ఇలాంటి రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి తీసుకోవద్దంటూ సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రధాని, ఆర్థిక మంత్రిని కోరారు. దీనికి కేంద్రం ఆమోదం తెలపాల్సి ఉంది. మరోవైపు పరిశ్రమలకు కేటాయించిన భూములను వాణిజ్య, నివాస అవసరాల కోసం మార్పిడి చేయాలన్న ఆలోచన కూడా ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో చాలా భూములను పారిశ్రామిక యూనిట్లకు కేటాయించారు. కానీ, కొన్నింటిలో ఎలాంటి యూనిట్లు ఏర్పాటు కాలేదని, ఆర్థిక, పారిశ్రామిక ఉత్పత్తి కార్యకలాపాలను ప్రారంభించలేదని ప్రభుత్వం గుర్తించింది. అలాంటి భూములను నివాసయోగ్య స్థలాలుగా మార్చి, విక్రయించే ఆలోచన చేస్తోంది. ఇలా వచ్చే నిధులను రుణమాఫీ పథకానికి మళ్లించడంతో పాటు రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలకు వినియోగించాలన్న ఆలోచనలో ఉంది. అందుకే రుణమాఫీని 3 దశలుగా అమలు చేయాలని యోచిస్తోంది. ముందుగా రూ.లక్ష లోపు రుణాలను, తర్వాత రూ.లక్షన్నర లోపు, అనంతరం రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయాలని భావిస్తోంది. ఇదంతా కొన్ని రోజుల తేడాతో సాగే పక్రియ అయినందున.. ఒకేసారి రుణమాఫీ పథకాన్ని వర్తింపజేశామని చెప్పనుంది.

జనరల్ న్యూస్ GENERAL NEWS

గురువారం ● 11, జూలై 2024

నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక



## కార్మికుల ఆధ్వర్యంలో
# కార్మికుల డిమాండ్స్ డే

**రాజేంద్రనగర్, జూలై10(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ మండలం పరిధిలో అనేక రంగాల కార్మికుల ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు రంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు, భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా



అధ్యక్షులు జి కురుమయ్య, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజాల రుద్ర కుమార్, కాటేదాన్ క్లస్టర్ కోశాధికారి భాస్కర్, రాజేంద్రనగర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బచ్చుల కూర స్వామి, రాజేంద్రనగర్ మండలం ట్రాన్స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు ఇమ్రాన్, సిఐటియు జిల్లా నాయకురాలు పార్వతి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు షమీం బేగం, డంపింగ్ యార్డ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు. విక్కీ సింగ్. ముజ్జు ఖాన్. మహేష్ యాదవ్. భావననిర్మాణ కార్మిక సంఘం బుద్వేల్ యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి


**రాజేంద్రనగర్, జూలై10(నమస్తే ఉదయం):** గ్రామ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్



గౌడ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## కేసీఆర్ అండగా ఉన్నాడు...
# ధైర్యంగా ఉండండి...

**గద్వాల, జూలై10(నమస్తే ఉదయం):** కేసీఆర్ అండగా ఉన్నాడు... ధైర్యంగా ఉండండని శాట్స్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ఆంజనేయ గౌడ్ కార్యకర్తలకు ధైర్యం నింపారు. బుదవారం గట్టు మండలం బొయిలగూడెం ఇందు వాసి గ్రామాలను సందర్శించి గ్రామలలోని బీఆర్ఎస్ కార్యకర్తలతో అత్మీయ కలయిక సమావేశాలు నిర్వహించారు. ముందుగా బోయిలగూడెం గ్రామంలో గట్టుమీద వెలిసిన తిమ్మప్ప స్వామి దేవాలయం



లో పూజలు చేసిన శాట్స్ మాజీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ఆంజనేయ గౌడ్, సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు హన్మంతు నాయుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, సీనియర్ నాయకులు అంగడి బసవరాజు, బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య,సీనియర్ బీఅర్ఎస్ యువజన నాయకులు మోనేష్ మంద మల్లిఖార్జున్ దర్శించుకున్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రామకృష్ణ ముదిరాజ్,బొప్పల శ్రీనివాసులు,రాజు నాయుడు, నాగరాజు, కిష్టప్ప, సత్యం, వీరేష్,నూరు పాష,నల్లారెడ్డి, టవర్ మగ్బుల్, బిఆర్ఎస్ వెంకటేష్, కంగారు తిమ్మప్ప,మ్నోహన్ గౌడు,తిమ్మప్ప గౌడు తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డేపల్లి నర్సింగరావు
# జయంతి వేడుకలు...

**ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్‌పల్లి, జూలై 10 (నమస్తే ఉదయం):** స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ్ రావు 72వ జన్మదినం సందర్భంగా వివేకానంద నగర్‌లో గల శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వడ్డేపల్లి నర్సింగరావు విగ్రహానికి ఆయన కుమారుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం



జోహార్ వి.ఎన్.ఆర్, అమర్ హై వి.ఎన్.ఆర్ అనే నినాదాలతో ఆ ప్రాంగణమంతా మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ వి.ఎన్.ఆర్ అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు, శ్రేయోభిలాషులు, పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వనరులను సామ్రాజ్యవాదులకు అప్పజెప్పడమే దేశభక్తినా?

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(నమస్తే ఉదయం):** సహజ వనరులను సామ్రాజ్యవాదులకు అప్పజెప్పి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని శ్రమదోపిడికి గురి చేయడమే నిజమైన దేశభక్తి అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ కేంద్ర ప్రభుత్వన్ని నిలదీశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని బుధవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో ఉన్న సహజ వనరులను మొత్తాన్ని ప్రైవేటు శక్తులకు అప్పజెప్పి దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని దేశభక్తి గురించి నీతులు చెప్పే కేంద్ర ప్రభుత్వ పెద్దలు ముందు కార్మిక వర్గానికి న్యాయం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి రైల్వేలు బొగ్గు గనులు పోర్టులు అడవులను భూములను ప్రైవేట్ శక్తులకు అప్పజెప్పి కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని శ్రమ దోపిడీకి చేస్తున్నారని ఇదేనా మీరు ప్రదర్శించే దేశభక్తి అని ప్రశ్నించారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని నేషనల్ నేషనల్ మానిటైజేషన్ రద్దు చేయాలని బొగ్గు బ్లాక్లని వేలం వేయడానికి నిలిపివేసి కార్మికులందరికీ కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనాన్ని అందించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పరీక్ష రద్దు చేయాలని, అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనము ఐకెపి వివోఏ వైద్య ఆరోగ్య రంగం తో పాటు వివిధ




స్కీం లలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ ఐదు ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రామపంచాయతీ కార్మికులకు నెలనెలా వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సంక్షోభంలో ఉన్న పవర్ లోన్ చేనేత పరిశ్రమలను ఆదుకొని కార్మికుల ఆత్మహత్యలను నివారించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం హైయర్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల గడువు ముగిసిన వెల్ఫే కార్లను వెంటనే రెన్యువల్ చేయాలని కొత్తవారిని బోర్డులో నమోదు చేయాలని హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి హిట్ అండ్ చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు. అస్మిత్రాలను కార్మికులుగా గుర్తించి పనికి తగ్గ పారితోషకం ఇవ్వాలని వారం దరికీ గుర్తింపు కార్డులు అందజేయాలని కోరారు తెలంగాణలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా పారిశ్రామికవేత్తలు ఐటి అధిపతులు ఫార్మా యాజమాన్యాలతో సమావేశాలు జరిపిందని కానీ కార్మిక వర్గ సంఘాలతో మాత్రం చర్చలు జరపడం లేదని విమర్శించారు. తక్షణమే కార్మిక సంఘాల ఆహ్వానించి కార్మిక వర్గ సమస్యలపై చర్చించి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మమ్మ సునీత మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గట్టన్న, పట్టణ అధ్యక్షుడు రాజేష్ , హమాలీ సంగం అధ్యక్షుడు రంగన్న, వివో ల సంఘం గద్వాల అధ్యక్షుడు తిమ్మప్ప సివిల్ సప్లై యూనియన్ నాయకులు శివ, అన్వేష్,వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఎక్కడ..?

**మహిళలకు ఆర్థిక భరోసా ఎక్కడ?** | **గెలిచి ఆరు మాసాలు దాటిన ఆరు పథకాల జాడేది..?**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(నమస్తే ఉదయం):** తెలంగాణలో ఆరు పథకాలు అమలు చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గెలిచి ఆరు మాసాలైనా అమలుకు నోచుకోవడం లేదని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయులు గౌడ్ అన్నారు. బుధవారం మల్దకల్ మండలం కుర్తి రావులచెరువు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గద్వాల్ నియోజకవర్గంలోని గట్టు మల్దకల్ మండలాలలో రైతులకు కార్యకర్తలకు భరోసా ఇచ్చే విధంగా బిఆర్ఎస్ నాయకులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం భూటాకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వారి చేతనైతే ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు ప్రజలు ఆవేదనలో ఉన్నారని ఓటు వేసి గెలిపించిన పార్టీ హామీలు అమలు చేయనందున ఇబ్బందుల్లో ఉన్నారని తెలిపారు. వానాకాలం గడిచిపోతున్న రైతు భరోసా రైతులకు ఇవ్వలేదన్నారు. మహిళలకు రూ .2500 ఆర్థిక సహాయం ఎక్కడుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి విద్యుత్ కోతలు తప్పడం లేదని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందడం లేదన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి నీ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే పార్టీని, కార్యకర్తలను నట్టేట ముంచి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఆరోపించారు. పనుల కోసం, పదవులు కాపాడటం కోసం పార్టీలు మారే వారిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. నేడు



రాష్ట్రంలో రైతులు నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఎక్కడ అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో ప్రజలకు కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు అన్ని గ్రామాలు పర్యటిస్తామని తెలిపారు. త్వరల మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు పర్యటించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని తెలిపారు. సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలోని 12 స్థానాలు కాంగ్రెస్ గెలుచుకోగా రెండు స్థానాలలో బిఆర్ఎస్ గెలిచిందని అందులో గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కార్యకర్తల కృషి పార్టీ అండతో గెలిచి ఇతర పార్టీలోకి వెళ్లడం పార్టీకి ద్రోహం చేసినట్లేనని అన్నారు. ఎవరు ఏ పార్టీకి వెళ్లిన నడిగడ్డలో గులాబీ పార్టీ శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. తాము ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజల నుండి ఆదరణ తగ్గలేదని ఆయన తెలిపారు. మీ వెంటే మేముంటామని కార్యకర్తలు ప్రజలు హామీ ఇచ్చారని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో నడిగడ్డలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగుర వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పటేల్ జనార్దన్ రెడ్డి, బాసు హనుమంతు, ఆర్.కిషోర్, అంగడి బస్వరాజ్, బిఆర్ఎస్వి నాయకులు మోనేష్, కురువ పల్లయ్య, టవర్ మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్‌లో సివిల్, క్రిమినల్ కోర్టు ఏర్పాటుకు
# ఉత్తర్వులు జారీ:ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్, జులై 10(నమస్తే ఉదయం):** మక్తల్ కెంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి-కమ్- జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సివిల్ క్రిమినల్ ఏర్పాటు చేస్తు జిఓఎంఎస్ నం.41 జులై 102024 తేదిన ఉత్తర్వులు జారీ చేయబడ్డాయని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తేలిపారు.
గత ఎన్నికలు మక్తల్ నియోజకవర్గ ప్రజలకు కొర్టు ఎర్పాటు చేయిస్తా అని ఇచ్చిన మూడవ హమి నేర వేరిందని ఆయన అన్నారు.

తెలంగాణ రాష్ట్రం హైకోర్టు నుండి, లేఖ ఆర్ఓసి నం 321/ఈ1/2022,23.12.2022. ప్రకారంహైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్), నారాయణపేట జిల్లా మక్తల్లో ఫస్ట్‌క్లాస్ కోర్టుజూనియర్ సివిల్ జడ్జి-కమ్. జుడీషియల్ మేజిస్ట్రేట్, సిబ్బందిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ప్రతిపాదనలు పంపగా ప్రతిపాదన పట్టించుకోనెవారు లేకపోవడంతో కోర్టు ఏర్పాటు పెండింగ్లో పడిందని తను ఎమ్మెల్యేగా నేగ్గాక తెలంగాణ రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్‌లో ఫైలును కథపడంతో నారాయణపేట జిల్లాలోని మక్తల్‌లో జూనియర్ సివిల్ జడ్జి-కమ్-జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ సిబ్బంది కెటాయింపుకు అవ




సరమైన ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.
త్వరలో రాష్ట్రమంత్రు లతో కోర్టుని ప్రారంభం చేస్తామన్నారు. తన నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చానన్న సంతోషం జీవితంలో గుర్తుండిపోతుందని ఆయన అన్నారు.

# వన మహోత్సవానికి మొక్కలు నాటేందుకు సిద్ధం చేసుకోవాలి

**-రంగారెడ్డి జిల్లా డిఆర్డివో అధికారి శ్రీలత.**

**కనకమామిడిలో నర్సరీని పరిశీలించిన అధికారులు**

**మొయినాబాద్ జులై 10 (నమస్తే ఉదయం):** వన మహోత్సవ కార్యక్రమానికి మొక్కలు నాటేందుకు నర్సరీలలో ఎదిగిన మొక్కలను జాగ్రత్తగా చూసుకోవాలని రంగారెడ్డి జిల్లా డిఆర్డివో అధికారి శ్రీలత, అడిషనల్ డీఆర్డివో జిల్లా అధికారి సుభాషినిలు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కనక మామిడి నర్సరీ, వన పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా



నర్సరీలో ఉన్న మొక్కలను పరిశీలించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమం చేసేందుకు సిద్ధంగా ఉందని ఇందుకు అధికారులు నర్సరీల్లో ఉన్న మొక్కలను వన మహోత్సవం కార్యక్రమంలో నాటేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉన్న నర్సరీల ఎదుగుదలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ప్రభుత్వం సూచించిన వెంటనే మొక్కలు నాటే విధంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సంధ్య, అధికారులు పాల్గొన్నారు.

# ఓయూలో జర్నలిస్టులపై జరిగిన పోలీసుల దాడిని ఖండిద్దాం..

## అత్యుత్సాహం ప్రదర్శించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి : హెచ్‌యుజె -టియుడబ్ల్యూజే నేతలు

**మొయినాబాద్ జులై 10(నమస్తే ఉదయం):** ఉస్మానియా యూనివర్సిటీలో విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను అమానుశంగా పోలీసులు లాక్కెళ్లడం అప్రజాస్వామికమని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ హెచ్ యుజె అధ్యక్షులు శిగ శంకర్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజులు ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనను కవర్ చేసేందుకు వెళ్లిన జీటీవీ ప్రతినిధి శ్రీ చరణ్ పై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్నారు. చొక్కా పట్టుకుని లాక్కెళ్లడమే కాకుండా, కెమెరాలను తీయొద్దంటూ బెదిరించడం దారుణమన్నారు. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ జర్నలిస్టుల పట్ల దాడులకు పాల్పడడం అడప దడప జరుగుతూనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన పోలీసుల పట్ల చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిరాష్ట్ర కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు. టీయూడబ్ల్యూజే శిగ శంకర్అధ్యక్షులు, హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ గడ్డమీది బాలరాజు అధ్యక్షులు మేడ్చల్ జిల్లా తంత్రాలు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్‌కి కృతజ్ఞతలు

**కొత్తకోట, జూలై 10(నమస్తే ఉదయం):** దేవరకద్ర నియోజకవర్గంలో పెండింగ్ కేసుల ప్రాజెక్టులు పూర్తి త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం పట్ల కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి, బీమా ప్రాజెక్టు అంతర్భాగం లోని శంకర్ సముద్రం రిజర్వాయర్, కోయిల్ సాగర్ ప్రాజెక్టు రిజర్వాయరులపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి పాలమూరు జిల్లా కేంద్రంలో ప్రాజెక్టులపై జరిగిన సమీక్ష సమావేశంలో కోయిల్ సాగర్ ప్రాజెక్టు సామర్థ్యం పెంచేలా ప్రతిపాదనలు చేయడం,బీమా ప్రాజెక్టులోని శంకర్ సముద్రంలో పూర్తిస్థాయిలో నీటిని నింపడం కోసం కానాయపల్లి ఆర్ అండ్ ఆర్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడం పునరావాస కల్పనలో గత పాలకులు పదేండ్లలో ప్రాజెక్టుల నిర్మాణంలో నిర్లక్ష్యం వల్ల రైతన్నలకు నష్టం జరిగిందని, ఇంకా జాప్యం చెయ్యొద్దని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించి ఆదేశాలు జారీ చేయడం ఎంత సంతోషకరమన్నారు.

కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద అజిలాపూర్, చౌదర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి రిజర్వాయర్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించడంపై సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జిఎంఆర్ దేవరకద్ర నియోజకవర్గంలో బీడు పొలాలు వేల ఎకరాలు సాగులోకి తెచ్చేందుకు యాక్షన్ ప్లానును రూపొందించి రైతుల పక్షాన సానుకూల దృక్పథాని కలిగిస్తూ సాగునీటికై కృషి చేస్తున్నందుకు

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డికి నియోజకవర్గం రైతుల పక్షాన కిసాన్ కాంగ్రెస్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సదాశివ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్‌లో

# నోట్ బుక్స్, యూనిఫామ్‌ల దందా...

## బుక్స్, యూనిఫార్మ్స్ ఉన్న రూమ్‌ను సీజ్ చేసిన సీఆర్పీ గంగాధర్...

**కూకట్‌పల్లి, జూలై 10 (నమస్తే ఉదయం):** బాలానగర్ మండలం లోని ఫిరోజ్ గూడా సదాశివ గ్రూప్‌ఆఫ్ ఐన్స్టూషన్స్‌లో అక్రమంగా పుస్తకాలు, యూనిఫారమ్స్, బెల్టులు, టై మరియు ఇతర స్టేరియనరీ వస్తులు అమ్ము తునారని ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎంఈఓ ఆఫీస్ నుండి సీఆర్పీ గంగాధర్ వచ్చి బుక్స్, యూనిఫారమ్స్, బెల్ట్, టై ఉన్న రూమ్ ని సీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు జి.కార్తీక్ మాట్లాడుతూ అక్రమంగా పుస్తకాలు ,యూనిఫారమ్స్ ,బెల్ట్,టై ,స్టేషనరీ సమన్లు అమ్ముతున్న సదాశివ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలి అని, అలాగే సదాశివ స్కూల్ ఎస్ఎస్సి పర్మిషన్ తో సీబీఎస్ స్కూల్ అనుమతి పేరిట తలితండ్రుల నుంచి వేలాలో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఎంఈఓ కి ఇక్కడ అక్రమంగా బుక్స్ అముతున్నారని, అలాగే అనుమతులు లేకుండా స్కూల్స్ నడుపుతున్నారని చెప్పడానికి ప్రయత్నిస్తుంటే ఫోన్ కూడా లేపనిపరిస్థి నెలకొందని అన్నారు. అసలు ఎంఈఓ విధులో ఉంటున్నారో లేకపోతే తూతూ మంతరంగా వ్యవరిస్తున్నారో తెలియని పరిస్థితి, డి ఈ ఓ వెంటనే అక్కడ అందుబాటులో ఉన్న సీఆర్పీ గంగాధర్ ని పంపించి సీజ్ చేయడం జరిగిందని అన్నారు. ఎంఈఓ తీరుని తీవ్రంగా కండిస్తున్నాంఅని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన మండల నాయకులు సుబ్బు, అరుణ్, విష్ణు, భూపతి, గౌతమ్, గిరి తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ పాలిటెక్నిక్ కౌన్సిలింగ్ ప్రారంభం

**బుద్వేల్, జూలై10(నమస్తే ఉదయం):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యవసాయ, అగ్రి ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ లలో ప్రవేశాలకు బుధవారం నుంచి కౌన్సిలింగ్ ప్రారంభమైంది.

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తోన్న ఈ కౌన్సిలింగ్ ను రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామి రెడ్డి ప్రారంభించారు. పాలిసెట్- 2024 లో 455 ర్యాంకు పొందిన అరియా జరీన్ కు జగిత్యాలలోని వ్యవసాయ పాలిటెక్నిక్ లో ప్రవేశం కల్పిస్తూ ధ్రువపత్రాలను అందజేశారు. అలాగే పాలిసెట్ లో 690 ర్యాంకు సాధించిన బి. లోకేష్ కంపసాగర్‌లోని వ్యవసాయ పాలిటెక్నిక్‌లో ప్రవేశం కల్పించారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నిపుణులైన మానవ వనరుల ను అందించేందుకు వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సును విశ్వవిద్యాలయం ప్రవేశపెట్టిందని తెలిపారు. ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేసి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఈ కోర్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పాలిటెక్నిక్స్ డాక్టర్ జమునా రాణి, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, సహ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 12 వరకు మొదటి విడత కౌన్సెలింగ్ కొనసాగుతుందన్నారు.




విద్యార్థినికి ప్రవేశ ధ్రువ పత్రం అందచేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి.రఘురామిరెడ్డి

# అత్తాపూర్‌లో పోలీసుల తనిఖీలు..

## రెండున్నర కిలోల గంజాయి స్వాధీనం - ఐదురుగు అరెస్ట్..

**రాజేంద్రనగర్,జులై 10(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లో గంజాయి కలకలం సృష్టించింది.ముషక్ మహల్ పాత భవనం వద్ద గంజాయి విక్రయిస్తున్న కేటుగాళ్లను ఎస్ఓటి పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. ఐదు మందిని రెడ్ హ్యాండెడ్ గా రాజేంద్రనగర్ ఎస్ఓటి టీమ్ అదుపులోకి తీసుకున్నారు.వారి



వద్ద నుంచి రెండున్నర కిలోల గంజాయి తోపాటు ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌డిపిఎస్ యాక్టు కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు. ఎవరికి అమ్ముతున్నారు అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల విక్రాలపై ఫోకస్ పెట్టింది.ఈ మేరకు మాదక ద్రవ్యాలతో ఎవరు పట్టుబడినా..వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలంటూ పోలీసు శాఖకు ఆదేశాలను జారీ చేసింది.ఈ మేరకు టాస్క్‌ఫోర్స్,ఇతర పోలీసు సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు.బస్టాండ్,రైల్వే స్టేషన్లు,పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో వాహనాలను ఆపి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తూ..గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకుని ఎక్కడికక్కడ కేసులు బుక్ చేస్తున్నారు.

## ఎన్నికలలో పట్టుబడ్డ 8,551 వేల లీటర్ల

# అక్రమ మద్యం ధ్వంసం

**మొయినాబాద్,జులై 10(నమస్తే ఉదయం):** ఈ చిత్రంలో చూస్తున్నది కోట్ల విలువైన 8,551 వేల లీటర్ల అక్రమ మద్యం..అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల వేళ అక్రమంగా తరలిస్తూ రాజేంద్రనగర్ జోన్ లోని ఆరు పోలీస్ స్టేషన్ల పరిధిలో 333 కేసుల్లో స్వాధీనం పరుచుకున్నారు.ఎన్నికల్లో పట్టుబడ్డ మద్యం సీసాలను బుధవారం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని



శ్రీనివాస్,అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్,ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో జెసిపితో మద్యం సీసాలను తొక్కించి ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మద్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి,ఎస్సైలు,కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మంచినీటి సరఫరా

# పూర్తిస్థాయిలో చేపట్టాలి

### - మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్

**బండ్లగూడ, జూలై10(నమస్తే ఉదయం):** బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలకు నీటి సరఫరా పూర్తిస్థాయిలో జరిగే విధంగా జలమండలి అధికారులు ఏర్పాటు చేయాలని బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ సూచించారు. బుధవారం జలమండలి డిజిఎం నారాయణ, ఇతర అధికారులతో కలిసి మేయర్ శ్రీలత సందర్శించి



పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో పూర్తిస్థాయిలో పైప్లైన్ ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీటి సరఫరా ఏర్పట్టాలని కోరారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

**మొయినాబాద్ జులై 10 (నమస్తే ఉదయం):** రక్తదానం ప్రాణదానంతో సమానం అని చైతన్య యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని హిమాయత్నగర్లో గల యూనివర్సిటీలో రక్తదాన శిభిరాన్ని కోటెక్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్సిటీ కులపతి డాక్టర్ పురుషోత్తంరెడ్డి పాల్గొని రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు.



ఆదవలో ఉన్న వారికి రక్తం దొరకన్నప్పుడే ఇలాంటి శిభిరాల ద్వారా సేకరించిన రక్తం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చునని ఆయన అన్నారు. ఈ రక్తదాన శిభిరంలో మంచి స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటెక్స్ ఆసుపత్రి డాక్టర్ శ్రీకాంత్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి సాత్వికరెడ్డి, డాక్టర్ పవన కుమార్, శంకర్, కుమారస్వామి, వై. గాయత్రీ, గోపినాథ్, గాదె రాంబాబు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే

# ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుంది...

**పార్లమెంట్ ఎన్నికలలో కీలక పాత్ర వహించిన పోలింగ్ బూత్ అధ్యక్షులను సన్మానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్‌పల్లి, జూలై 10 (నమస్తే ఉదయం):**
మల్కాజ్గిరి పార్లమెంట్ కూకట్ పల్లి నియోజకవర్గంలో బుధవారం ఎన్.కె.ఎన్.ఆర్ గార్డెన్స్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కృతజ్ఞత సభకు మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ ఈటేల రాజేందర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ ఎస్.మల్లారెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీగా రికార్డు స్థాయిలో మెజారిటీ సాధించి గెలుపొందిన మన ప్రియతమ నాయకులు ఈటెల రాజేందర్ విజయానికి కష్టపడ్డ ప్రతి ఒక్క కార్యకర్తకు, ఓటర్ మహాశయులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి మూడవసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మన ప్రధాని నరేంద్ర మోడీ కచ్చితంగా భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చుదిద్దుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి మనందరం కూడ సమిష్టిగా పనిచేసి పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగానైతే ఫలితాలను సాధించామో అదేవిధంగా రాబోవు జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని, దానికి మనందరం కూడ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడవలసిందిగా కోరారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పార్టీ కచ్చితంగా గుర్తు పెట్టుకుంటుందని, వారికి తగిన గుర్తింపుని వస్తుం దని తెలిపారు.




కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి 25 వేల మెజారిటీ రావడంలో క్రియాశీలకంగా పనిచేసిన భూత్ అధ్యక్షులను మరియు డివిజన్ అధ్యక్షులను ఎం.పీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కోడీచెర్ల మహేందర్, నియోజక వర్గంలోని బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్‌లు, నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.






## ఉప్పర్‌పల్లి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా ధ్వజస్తంభ శంకుస్థాపన మహోత్సవం

**రాజేంద్రనగర్, జూలై10(నమస్తే ఉదయం):**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లిలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ధ్వజస్తంభ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఆలయంలో గత మూడు రోజులుగా హోమాలు ,యజ్ఞాలు, నిర్వహించి ఎల్లమ్మ దేవి కళ్యాణం నిర్వహించారు. బుధవారం ధ్వజస్తంభం శంకుస్థాపన వేదమంత్రాలతో ,వామంగళ వాయిద్యాలతో జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాలనీల వాసుల సమక్షంలో ధ్వజస్తంభ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు బొక్క రామ్ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు, స్థానిక నాయకులు రాజ్ పాల్ రెడ్డి ,బొక్క బాల్ రెడ్డి, సామ ఇంద్రపాల్ రెడ్డి, ధర్మారెడ్డి ప్రభాకర్ రెడ్డి, సదానందం, నర్సింహారెడ్డి, కిట్టు, కిషన్, మోహన్ రెడ్డి, దయానంద్, పెంటారెడ్డి, పురుషోత్తం రెడ్డి, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## అధ్యాపకుల నైపుణ్యాలు, పరిశోధనా వ్యూహాలు, అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల శ్రేణిని నిర్వహిస్తున్న కెఎల్ హెచ్ హైదరాబాద్

**మొయినాబాద్ జూలై,10 (నమస్తే ఉదయం):**
ఉపాధ్యాయుల అభ్యాసం, సామర్థ్యాలు మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, సృజనాత్మక బోధనా వ్యూహాలను ప్రోత్సహించడం , అధిక-నాణ్యత పరిశోధనలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ల ఎఫ్ డి పి శ్రేణిని కెఎల్ హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ నిర్వహిస్తోంది. జూలై 8 నుండి 12 జూలై



2024 వరకు ఇది జరుగనుంది, రాబోయే ఐదు రోజుల ఎఫ్ డి పి అత్యాధునిక ఏఐ, మెషిన్ లెర్నింగ్ వ్యూహాలను ఏకీకృతం చేయడం ద్వారా అధ్యాపకుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

కెఎల్ హెచ్‌లోని కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ విభాగం, హైఈఈఈకెఎల్‌హెచ్ఎస్‌బి భాగస్వామ్యం చేసుకుని "ఎంపవరింగ్ ఎడ్యుకేటర్స్ విత్ ఏఐ అండ్ ఎంఎల్ : స్ట్రాటజీస్ అండ్ అప్లికేషన్స్" శీర్షికన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను సగర్వంగా నిర్వహిస్తోంది. ప్రతిష్టాత్మక సంస్థల నుండి గౌరవనీయమైన వక్తలు ఉన్నత విద్యలో ఏఐ యొక్క ఏకీకరణ నుండి ఉత్పాదక ఏఐ యొక్క అప్లికేషన్‌ల వరకు విషయాలపై తెలివైన సెషన్‌లను నిర్వహిస్తున్నారు.

కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ మాట్లాడుతూ... సగర్వంగా, మా కెఎల్ హెచ్ హైదరాబాద్ క్యాంపస్‌లు ఏఐ, ఎంఎల్, బ్లాక్ చైన్ మరియు సైబర్ సెక్యూరిటీ యొక్క అత్యాధునిక డొమైన్‌లలో ఉపాధ్యాయులు, పరిశోధకులకు శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యా నాయకత్వం , ఆవిష్కరణల వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయని అన్నారు.

డాక్టర్ ఏ రామకృష్ణ, ప్రిన్సిపల్, కెఎల్ హెచ్ అజీజ్ నగర్ క్యాంపస్ తో పాటుగా కన్వీనర్‌లు, అధ్యాపకులు , సిబ్బందితో పాటు అవసరమైన మేరకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ మోడ్‌లలో ఈ కార్యక్రమాలను సజావుగా నిర్వహించేలా చూస్తారు.

ఈ కార్యక్రమాల క్రింద నిరంతర అభ్యాసం మరియు నైపుణ్యాలను మెరుగుపరచడంలో అధ్యాపకుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తారు. కెఎల్ హెచ్ క్యాంపస్ ఉన్నత విద్యలో అగ్రగామిగా ఉంది, ఇది అకడమిక్ ఇన్నోవేషన్, అచీవ్‌మెంట్ రెండింటికీ అంకితం చేయబడింది. ఇది పరిశోధన, అభివృద్ధిపై దృష్టి సారించడం, అత్యాధునిక సౌకర్యాలను అందించడం ద్వారా రేపటి నాయకులు, ఆవిష్కర్తలను సృష్టించడానికి ఇంజనీరింగ్‌లో అండర్ గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుంది.

## బిజెపి కృతజ్ఞత సభను


# విజయవంతం చేయాలి

**- దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి**



**దేవరకద్ర, జూలై10(నమస్తే ఉదయం):**
పాలమూరు ఎంపీగా డీకే అరుణ విజయం సాధించిన సందర్భంగా బిజెపి కృతజ్ఞత సభ దేవరకద్ర గురువారం నిర్వహిస్తున్నట్లు దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఈ సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తల అందరికి ధన్యవాదాలు తెలపడం కోసం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రం లో కృతజ్ఞత సభ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలమూరు ఎంపీ డీకే అరుణ కానున్నారని ఆయన పేర్కొన్నారు.

పార్లమెంట్ కన్వీనర్ డోకూరు పవన్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,కొత్తకోట మండల బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బిజెపి మండల నాయకులు, మరియు వివిధ మోర్చల పదాధికారులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు,కార్యకర్తలు,వివిధ కుల సంఘుల నాయకులు యువకులు బిజెపి పార్టీ సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.




జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యధిక వసతులు కల్పించడానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**డయాలసిస్ సెంటర్‌లో నూతనంగా మిషన్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 10(నమస్తే ఉదయం):**
ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తానని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

బుధవారం గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్ లో నూతనంగా రెండు డయాలసిస్ మిషన్లను ఎమ్మెల్యే శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళీ, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వేణుగోపాల్, జమ్మిచేడు సతీష్, రైజ్వాన్, రామయ్య, సాయి శ్యామ్ రెడ్డి, కురుమన్న, గోవిందు, ధర్మానాయుడు, గంట రమేష్, పుట్ట విజయ్, నల్లారెడ్డి, విరేష్, దేవన్న, మన్యం, రామాంజ నేయులు, మొయినుద్దీన్, ఎంకే ప్రవీణ్, దౌలన్న నాయకులు కార్యకర్తలు, హాస్పిటల్ సూపరిండెంట్ నవీన్ క్రాంతి, డాక్టర్లు, డయాలసిస్ సూపర్వైజర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో వసతులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

## నకిలీ పత్రాలను సృష్టించి ఇతరుల భూమిని కాజేయాలని చూసిన

# ఇద్దరు వ్యక్తులు కటకటాల పాలు

**ఈ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారో... ఆరా తీస్తున్న పోలీసులు**

**ఇండ్లు లేకున్నా ఇంటి నెంబర్లు, కరెంటు మీటర్లు ఇచ్చిన జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు**

**రాజేంద్రనగర్, జూలై10(నమస్తే ఉదయం):**
నకిలీ పత్రాలతో ఇతరులకు చెందిన భూమిని కబ్జా చేయాలని ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ వ్యవహారంలో ఎవరెవరు ఉన్నారు అని విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చింతమనేని శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఏసిపి తుల శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ క్యాస్ట్రోలతో కలిసి వివరాలను వెల్లడించారు . రాజేంద్రనగర్ మండలం ఉప్పర్ పల్లి బస్తీకి చెందిన సందీప్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఉప్పర్ పల్లి పరమారెడ్డి హిల్స్ వెనకాల 3.8 ఎకరాల భూమి ఉంది. అయితే ఆ భూమి నిజాం నవాబుల వారసుడు ఎం.డి అమీరుద్దీన్ ఖాన్ ది అన్నట్లు బహదూర్ పుర తాడ్ బన్ కు చెందిన మహమ్మద్ ముక్రముద్దీన్ ఖాన్ (44) నకిలీ పత్రాలను సృష్టించాడు.

ఆ భూమిలో కొంతభాగం ప్రభుత్వం వేసిన రోడ్డులో పోయిందని జిహెచ్ఎంసి అధికారులు నమ్మించి 3600 గజాలకు ట్రాన్స్ఫర్ డెవలప్మెంట్ రైట్స్ (టీడీఆర్) తీసుకున్నాడు. అలా తీసుకున్న టీడీఆర్ ను టోలిచౌకికి సూర్య నగర్ ప్రాంత నివాసి మీర్ అశ్వ అలీ ఖాన్ ( 40) కు రూ. 5. 78 కోట్లకు విక్రయించాడు. అంతేకాకుండా అశ్వక్ అలీఖాన్ సహకారంతో సందీప్ రెడ్డికి చెందిన మిగతా స్థలం కూడా మాదేనంటూ ఎలాంటి నిర్మాణాలు లేకపోయినప్పటికీ ఖాళీ స్థలాలుగా ఉన్న ప్రాంతాలకు 14 డాక్యుమెంట్లు సృష్టించారు. అందుకు ఓ స్టాంప్ వెండర్, డాక్యుమెంట్ రైటర్ తో పాటు ఓ సబ్ రిజిస్ట్రార్ సహకారం అందజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న 14 డాక్యుమెంట్లకు జీహెచ్ఎంసీ బిల్ కలెక్టర్‌ల నుంచి ఇంటి నెంబర్లు తీసుకున్నారు. అయితే ఆ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు లేవు. ఇంటి నెంబర్లతో పాటు కరెంటు మీటర్లు కూడా తీసుకున్నారు. తీసుకున్న మీటర్లను ఓ చెట్టుకు మెకులతో కొట్టారు. అట్టి14 డాక్యుమెంట్లను నవాబ్ మహమ్మద్, మహమ్మద్



ముక్రముద్దీన్ ఖాన్,



అశ్వక్ అలీ ఖాన్

అజహార్, ఫాతిమా, ముక్రముద్దీన్ ఖాన్‌ల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు.

**సందీప్ రెడ్డికి తెలిసి పోలీసులకు ఫిర్యాదు :**

ఉప్పర్ పల్లి సర్వే నెంబర్లు 43, 44, 46 లో గల 3.8 ఎకరాల తమ భూమిని ఇతరులు నకిలీ పత్రాలు సృష్టించి విక్రయాలు చేస్తున్నావని సందీప్ రెడ్డి రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు . విచారణ చేపట్టిన పోలీసులు ఈ వ్యవహారం 2022 నుంచి జరుగు తున్నట్లు గుర్తించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన మహమ్మద్ ముక్రం ఉద్దీన్ ఖాన్, మీర్ అశ్వక్ అలీ ఖాన్‌లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నకిలీ పత్రాలు సృష్టించి భూమిని ఇతరులకు విక్రయించారని, ఇందులో జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు హస్తముందని వారిని కూడా విచారిస్తామని డీసీపీ చింతమనేని శ్రీనివాస్ తెలిపారు.

## ఐడిల్ ఇంటర్నేషనల్ టూర్స్ అండ్ ట్రావెల్స్ ప్రారంభించిన చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ

**చార్మినార్, జూలై10(నమస్తే ఉదయం):** చార్మినార్ సమీపంలోని జలాకానాలో ఎంఎల్ఏ మీర్ జుల్ఫికర్ అలీ ఐడిల్ ఇంటర్నేషనల్ టూర్స్. అండ్ ట్రావెల్స్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎండి గౌస్,ట్రావెల్స్ ఎండి మహబూబ్ ఖంటూ పాటు పలువురు పాల్గొన్నారు.



ట్రావెల్ ఏజెన్సీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చార్మినార్ ఎమ్మెల్యే జూఫికర్ అలీ


Printed and Published MEKALA DAMODAR REDDY on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. Editor: M.Damodhar Reddy. "RNI. Title- Code: TELTEL/2023/87699. Cell: 9492148733